**కథ**

# మాసిపోని జ్ఞాపకాన్ని

**'ఇంత సంతోష సమయంలో నువ్వేంటే అలా పట్ట న ్టు కూర్చున్నావు? సే సమ్‌థింగ్ యార్"**

**పెల్లి కుదిరిన ంందర్భంగా ముగ్గురు ప్రాణస్నేహితురాళ్లకి ట్రీట్ ఇస్తున్న రుధిర తానుగా అడగ కపోయినా, కలిసినప్పటి నుంచీ సంహిత వాలకం గమనిస్తున్న మేఘన ఉండబ లేక అడిగేసింది.**

అప్పటిదాకా మేగజైన్ తిరగ ్తున్న సంహిత పుస్తకం మూస్తూ నిట్టూర్చింది.

"ఊ... దేరీజ్ నథింగ్ టుసే'

ఆ సమాధానం విన్న రుధిర మేఘన, ప్రజ్వల ఒకరి ముఖాలొకరు చూసుకున్నారు. ళ్లని మరింత ఆశ్చర్యానికి గురిచేస్తూ చెప్పడం మొదల ంది సంహిత.

"రొటీన్‌గా పెళ్లిచూపులు జ ాయి. అలాగే రొటీన్‌గా పెళ్లీ జరిగిపోతుంది. అంతకంటే టీన్‌గా హనీమూన్. ఆ తర్వాత అసలు కథ మొదలై ర్తలోని బలహీనతలు భార్యకీ, ఆవిడలోని మైనస్ పాం ంట్లు ఆయనకీ తెలిసిపోయి, ఒకరిపై ఒకరు అయిష్టా పెంచుకుని, గొడవలు పడుతూ, సర్దుకుపోతూ, ఇటు ిలిసి బ్రతకలేక, అటు తెగించి విడిపోలేక, అలాగే రొటీన్ అవస్థలు పడడమేగా పెళ్లంటే! పాపం, అలాంటి ల పటంలో పడబోతున్న రుధిర ఇలా ట్రీట్ ఇచ్చి సెలబ్రే చేసుకుంటుంటే ఏం మాట్లాడను చెప్పు?"

"నథింగ్ టు సే.. అంటూనే నాందేడు చాంతాడంత లెక్చర్ ఇచ్చావు కదే! అయినా ది శుభమా అని పెళ్లి చేసుకోబోతుంటే దాని ఉత్సాహ ంతా నీరుకార్చేసేటట్టు ఆ మాటలేంటే?" ముఖం చిట్లి ్త అడిగింది మేఘన.

"నేను జరుగుతున్నదే చెప్పా ! నా ఉద్దేశంలో పెళ్లిచేసుకున్న ప్రతి వ్యక్తీ తన జీవిత ాగస్వామితో, ఏదో ఒక సందర్భంలో ఏదో ఒక విషయం కాంప్రమైజ్ అయి తీరవలసిందే! అలా ఎదుటివ్యక్తి తనకిష్టంలేని దాని గురించి కాంప్రమైజ్ అయి బల ంతంగా కలిసి బ్రతకడం కంటే అసలు పెళ్లే చేసుకోకుండ వుండడమే మేలని నా అభిప్రాయం!"

"అబ్బ... దాన్నెందుకు కదిలి రే! ప్రేమ, పెళ్లి లాంటి విషపదార్థాలతో అమృతతుల్యమై ర తన జీవితాన్ని విషమయం చేసుకునే టైప్ కాదే అ అసలు ఎంచక్కా ఎడారిలో ఏకాకిలా బ్రతికేయడంలో ండే ఆనందం మీకేం తెలుసు?" ఇండైరెక్టుగా సంహితకు చురకంటించింది ప్రజ్వల.

"ఓకే. రుధిరది పెద్దలు కుదిర్చిన పెళ్లి కాబట్టి, కాబోయే భర్త ఎలాంటివాడో రుధిరకింకా తెలియదు కాబట్టి, ఫ్యూచర్‌లో వాళ్లిద్దరికీ గొడవలయ్యే అవకాశం వుందన్నావంటే... సరే ఒప్పుకుంటాం!" సంహితనే సూటిగా చూస్తూ చెప్పడం మొదలెట్టిన మేఘన మధ్యలో కలగజేసుకోబోయిన ప్రజ్వలను చేతి సంజ్ఞతో వారించి మళ్లీ తన వాదనను కంటిన్యూ చేసింది.

"నువ్వలా చెప్పడంలో లాజిక్ ఉంది. సరే! ఒకర్నొకరు పూర్తిగా అర్థం చేసుకున్న యువతీయువకులు పెళ్లితో ఒకటైతే వాళ్ల మ్యారేజ్ లైఫ్‌లో కూడా మనస్పర్థలొచ్చే అవకాశం వుందంటావా?"

సరదాగా మొదలైన టాపిక్ కాస్తా సీరియస్‌గా మారిపోవటంతో వాదనకు దిగిన స్నేహితురాళ్లను గమనిస్తున్న రుధిర ముఖంలో ఆనందం స్థానే ఆందోళన చోటుచేసుకుంది. కాబోయే పెళ్లి కూతురి పరిస్థితిని ఏమాత్రం పట్టించుకోకుండా మేఘన ప్రశ్నకు సమాధానం చెప్పింది సంహిత.

"వాళ్లిద్దరూ ఎటువంటి అవలక్షణాలు లేనివాళ్లయితే వాళ్ల మ్యారేజ్ లైఫ్ సక్సెస్‌ఫుల్‌గా సాగిపోతుంది. అందులో అనుమానం లేదు"

"మరి అలాంటి పెళ్లిలో అంత నమ్మకమే వున్నప్పుడు, నిన్ను మనస్ఫూర్తిగా ఇష్టపడిన సాత్విక్ ప్రేమనెందుకు కాదన్నావ్?" స్నేహితురాలిని నిలదీసింది మేఘన.

వాళ్లిద్దరి సంభాషణ ఊహించని మలుపు తిరగడంతో ప్రజ్వల, రుధిరల ముఖాల్లో ఆశ్చర్యం చోటుచేసుకుంది. ఆ ప్రశ్నను ఎక్స్‌పెక్ట్ చేయని సంహిత, ఒక్క క్షణం మౌనం దాల్చి, మేఘన నుంచి చూపు మరల్చకుండా చెప్పింది.

"సాత్విక్... నన్ను మాత్రమే ప్రేమిస్తే ఆ మిస్టర్ క్లీన్ ప్రేమకు నేనెప్పుడో 'యస్' అనేదాన్ని"- 'మాత్రమే' పదాన్ని ఒత్తి పలికిందామె.

"నీ కంటే ముందు అతను వేరే అమ్మాయిని ప్రే చాడనేగా నీ అభ్యంతరం? ఆ అమ్మాయి ప్రాణాంతక వ్యాధితో చనిపోయిందని తెలిసీ, నువ్విలా మాట్లా ఏమీ బాగోలేదు" స్నేహితురాలి అంతరంగాన్ని చదివే మేఘన అడిగింది.

"అంటే, ఆ అమ్మాయి చనిపోయింది కాబట్టి. ప్రేమను ఆమెపై నుండి నాపైకి షిఫ్ట్ చేసుకున్నా అందుకు నేను ఒప్పుకోవాలా?" సంహిత ఆవేశా కంట్రోల్ చేసుకుంటూ మళ్లీ చెప్పింది.

"అసలతనిది నిజంగా ప్రేమేనా? ప్రేమంటే, అది ఒకరిపైనే కలగాలి. వారితోనే అంతమవాలి. తలలో తురుముకునే పువ్వులా, వాడిపోగానే విసిరిపారేసి మరో పువ్వుకోసం ఎగబడటాన్ని ప్రేమ అనరు"

"కానీ, వాడిపోయిన పూలదండను తీసి, మరో పూలదండతో దేవుడి పటాన్ని అలంకరిస్తాం కదా! అది కూడా తప్పేనంటావా?"

"సాత్విక్ దేవుడంతటి మహనీయుడేం కాదే! మామూలు మనిషి!"

"అంటే, నీ ఉద్దేశం ప్రకారం సాత్విక్ ప్రేమించిన అమ్మాయి చనిపోయినా, ఆమె జ్ఞాపకాలనే ప్రేమిస్తూ మరో తోడు కోరుకోకుండా జీవితాంతం ఒంటరిగానే బ్రతికేయాలంటావా?"

"యస్. అదే నిజమైన ప్రేమకు అర్థం"

"హలో మేడమ్! ఇది బ్లాక్ అండ్ వైట్ సినిమా కాదు. మల్టీకలర్ జీవితం" బరువెక్కిన వాతావరణాన్ని తేలికపరచటం కోసం హాస్యంగా మాట్లాడబోయింది ప్రజ్వల.

"అందుకే, అతని ప్రేమనంగీకరించి, నా జీవితాన్ని నాశనం చేసుకోదలుచుకోలేదు"

అంతలో బేరర్ బిల్ తీసుకురావడంతో, నలుగురమ్మాయిలు మౌనం దాల్చి బిల్ చెల్లించి అక్కడి నుంచి నిష్క్రమించారు.

★ ★ ★

ఆ సంఘన జరిగిన కొద్ది రోజులకి రుధిర పెళ్లి రంగరంగ వైభవంగా జరిగిపోయింది. అదే సంవత్సరంలోనే ప్రజ్వల, మేఘనలు కూడా పెళ్లిళ్లు చేసుకుని, లైఫ్‌లో సెటిలయిపోయారు. సంహిత మనస్తత్వాన్ని ఎరిగిన ఆమె తల్లిదండ్రులు మాత్రం పెళ్లి విషయం పూర్తిగా ఆమెకే వదిలేశారు. అన్ని విధాలా నచ్చిన వరుణ్ణి ఒక సంవత్సరం లోగా వెతికి తేవాలని, లేదంటే తాను తెచ్చిన సంబంధాన్ని అంగీకరించి తీరాలని కూతురికి కండిషన్ విధించాడు సంహిత తండ్రి రామకృష్ణ. షరతు విధించాడన్న మాటేగానీ గడువు పూర్తయ్యాక బలవంతంగా పెళ్లికి ఒప్పించి, కూతురి మనసు నొప్పించడం అతనికీ ఇష్టంలేదు.

రోజులు వారాలై, వారాలు నెలలై సంవత్సరం గడువు పూర్తికావస్తున్నా, జీవిత భాగస్వామిని ఎన్నుకునే విషయంలో నిరాసక్తంగా ఉండిపోతున్న కూతుర్ని చూసి మనసులో మధనపడడం తప్పించి, ఏమీ చేయలేకపో

యాడా తండ్రి. అలా రోజ ు నిస్సారంగా గడుస్తుండగా, ఓ శుభసమయంలో సం తలో మార్పు తీసుకురావడానికి ఉపయోగపడే మెరు )లాంటి ఆలోచన ఆయనకు తట్టింది. అదే అదనుగా ఆ ఆలోచనకు కార్యరూపమిస్తూ, పెళ్లిళ్లయిన స్నే తురాళ్లని కలసి వాళ్లతో కొద్ది రోజులు గడిపి రమ్మని కు ుకిరికి సలహా ఇచ్చాడాయన. ఆ సలహా సంహితకూ న ుడంతో, ప్రయాణానికి సిద్ధపడిన ఆమె ముందు రుధిరను కలవాలనుకుంది.

* * *

కళ్లు చెదిరే ఇటాలి ఎన్ ఫర్నిచర్. కాళ్ల కింద నలిగే కాశ్మీరీ కా ్పెట్లతో, రాజసాధాన్ని తలపించే ఆ ఇంట్లో ఆప్యాయతానురాగాలకు ప్రతిరూపా ుగా అన్యోన్యంగా మసలుకొంటున్న రుధిర, శిశిర్ దంపతులను చూసిన సం ాత ముచ్చటపడింది. ఆ భార్యాభర్తల సాంగత్యంలో రోజులు క్షణాల్లా గడిచి ోయాయి. రుధిర పెళ్లికి ముంద ఇచ్చిన ట్రీట్‌లో- ఆమె ఎదు ్కబోయే మ్యారీడ్ లైఫ్ గురించి, తా ు వెలిబుచ్చిన అనుమానాలన్నీ, ారపాట్లనే అభిప్రాయం సంహితలో ఃబపడుతుండగా, ఊహించని ఓ సం ఃటన జరిగింది.

ఓరోజు నీళ్ల బాటిల్ కోసం ఫ్రిజ్ తెరచిన సంహితకు అక్కడ బీర్ బాటిల్ కనిపించడంతో- అసలు కథ ఆరంభమైంది.

అప్పటి వరకు ఉన్నతంగా ఊహించుకున్న రుధిర సంసారం ఒక్కసారిగా నేలమీదకు కుప్పకూలిపోతున్నట్టుగా అన్పించిందామెకు. 'అంత మంచి పొజిషన్‌లో వున్న శిశిర్‌కు ఇంత దురలవాటేమిటో' అని అప్పటికి మనసులో ఒ ్ధపడి ఊరుకున్నా, అలాంటి అలవాటున్న అతనితో రుధిర ఎలా కాంప్రమైజ్ అవగలిగిందో తెలుసుకోవాలనుకుని, సమయం చూ మనసులో అనుమానాన్ని రుధిర ముం ుంచింది.

"నెలకోసారి టెర్రస్ మీ నాతో కబుర్లు చెబుతూ, బీరు తాగే ఆయనకున్న చి ్ సరదాలో నాకు తప్పేమీ కన్పించలేదే!" సంహిత అన ుమానాన్ని తేలిగ్గా తేల్చేసింది రుధిర.

"కాంప్రమైజ్ అయిపోయానని ఒక్క ముక్కలో చెప్పరాదూ" సూటిగా అడిగింది సంహిత.



"భలేదానివే. కాంప్రమైజ్ అవడానికీ తెగతెంపులు చేసుకోడానికీ ఇదేమంత పెద్ద విషయంగా నాకు అనిపించలేదే. బార్‌లో కూర్చుని బీర్లన్నీ ఊదేసి, జేబులు దులుపుకొనే బదులు నా చేతులమీదుగా బీరుతాగి ఆ సరదా ఏదో ఇంట్లోనే తీర్చుకొమ్మని నేనే సలహా ఇచ్చాను"

రుధిర చెప్పిన సమాధానంతో కన్విన్స్ అవని సంహిత- "ఏమో రుధిరా, నువ్వెన్నయినా చెప్పు. నాకు మాత్రం...." వాక్యం పూర్తి చేయడానికి తటపటాయించింది.

"ఇష్టం లేకపోయినా, తప్పనిసరి అయి కాంప్రమైజ్ అయిపోయినట్టు అనిపిస్తోంది కదూ!" సంహిత సగంలో ఆపేసిన వాక్యాన్ని పూర్తిచేసింది రుధిర.

ఆ సమాధానంతో ఆశ్చర్యంగా చూస్తుండిపోయిన సంహితనే చూస్తూ మళ్లీ చెప్పడం మొదలెట్టిందామె.

"నువ్విక్కడున్న వారం రోజుల్లో నువ్వు గమనిం వుంటావు... నేనంటే ఆయనకు ప్రాణం. ఏ ఒక్క వి యంలోనూ నాకు లోటు చేయరు. నా సరదాలనెప్పుడు కాదనరు. నా మాటకు విలువిస్తూ, నన్ను నొప్పించక మనసెరిగి నడుచుకునే ఆయనను, ఆయనలోని మం గుణాలను పక్కన పెట్టి, ఆ ఒక్క సరదా కారణంగా అ హ్యించుకోమంటావా? అసలది ఎంతవరకూ సమం సమో నువ్వే ఆలోచించు"

రుధిర నోటి నుంచి వస్తున్న మాటలన్నీ నేరు సంహిత మనసులో స్థిరపడిపోయిన అర్థంలేని అభిప్ర యాలను చెదరగొట్టడం మొదలెట్టాయి. జీవితం మొదటిసారిగా, ఎదుటివ్యక్తి స్థానంలో వుండి ఆలోచి చడం మొదలెట్టింది సంహిత.

ఆ తర్వాత అక్కడ గడిపిన రెండ్రోజుల్లో ఆ దంపతు

గోగుమళ్ల కవిత

అన్యోన్యతను నిశితంగా గమనిం అర్థం చేసుకున్న సంహిత తన అభిప్రాయం పొ టనే నిర్ణయానికొచ్చింది. ఆ తర్వాత, తన మరో ప్రాణ స్నేహితురాలు ప్రజ్వలను కలవడం కోసం ప్రయాణమై సంహిత!

★ ★ ★

ప్రజ్వలది ప్రేమ వివాహం. అం లోనూ మతాంతర వివాహం. తమ ప్రేమను అంగీకరిం ని పెద్దల్ని ఎదిరించి పెళ్లి చేసుకున్న ఆ జంట... ఎవరి ఱ రా లేకుండా, ఉన్న దాంట్లో సంతృప్తిగా అంతకుమించి నందంగా కాపురం చేసుకోవటం చూసి చాలా సంతోష ంది సంహిత. ఎటు వంటి ఆడంబరానికి స్థానంలేని, ధ్య తరగతి జీవితాలకు అద్దం పట్టే విధంగా వుండే ఆ న్న పెంకుటింట్లో... ప్రజ్వల కబుర్లతో నాలుగు రోజు ఇట్టే గడిపేసింది సంహిత.

ఆరోజు ఉదయం-

తను రాత్రి భోజనం చేయకపో డం వల్ల మిగిలిపోయిన అన్నం గురించి, ప్రజ్వలను వాల్లేస్తున్న ప్రజ్వల భర్త శ్రీరామ్ మాటలు ఆమె చె పడి వుండకపోతే, అక్కడే మరో రెండ్రోజులు గడిపి వు డేదేమో! కానీ మితి మీరిన పొదుపుతో పీనాసిగా వ్యవహ స్తున్న శ్రీరామ్ తీరు ఏమాత్రం నచ్చక, ఆరోజే ప్రయాణా కి సిద్ధమైంది.

"అదేంటే అంత సడెన్‌గా వె పోవాలని డిసైడైపోయావ్? కొంపదీసి, ఉదయం అం న మాటలు విని మిస్‌అండర్‌స్టాండ్ చేసుకోలేదు కదా సంహిత ముఖం లోకి అనుమానంగా తేరిపార చ స్తూ అడిగింది ప్రజ్వల.

ఆ ప్రశ్నకు మౌనంగా ఉ డిపోయింది సంహిత.

"ఆయన దుబారాను సహించే మనిషి కాదే! ఆహారం దగ్గర మరీనూ! అన్న పరబ్రహ్మ స్వరూపం కాబట్టి వేస్ట్ చేయకూడద టారు. అంతే తప్పించి నువ్వు అపార్థం చేసుకున్న పీనాసి కాదే ఆయన. అయినా ఆయన మ లు నిన్ను నొప్పించి వుంటే, క్షమించు" స్నేహితురాలి చేతులు పట్టుకుని అభ్యర్థించింది ప్ర జ్వల.

"ఛ... అంత మాటెందుకే, మేఘనను కూడా కలవాలనుకుంటున్నాను. అందుకే బయల్దేరదామనుకుం న్నాను. ప్లీజ్... నన్నాపకే" ప్రజ్వ మాటలతో మనసు కుదుటపడ సంహిత, ప్రజ్వల చేయి విడిపించ కుని తన గదిలోకి వెళ్లి బ్యాగ్ సర్దే నిలో పడిపోయింది. అంతలో, అక్క కొచ్చిన ప్రజ్వల భర్త శ్రీరామ్- ప్రయ ణానికి తయారవుతున్న సంహితన చూసి ఆమెని పలకరించాడు.

"వచ్చి నాలుగు రోజులు కూ కాలేదు. అప్పుడే తిరుగు ప్రయ ణమా! మీరింకా కొద్ది రోజుల వుంటారు కదా అని, మీకిష్టమైన మునక్కాయ పచ్చడి, మా ఆవిడచేత పెట్టిద్దామని, ఇదిగో, ఇప్పుడే బజార్నుండి కావలసిన సరంజామా అంతా పట్టుకొచ్చాను. మీరు ఇంకొ రోజులు మాతో సరదాగా గడిపితేనీ ఇక్కడ్నుంచి బయ ్దేరేది లేదు" నవ్వుతూ చేతిలోని సంచీలను భార్య చేతిక దిస్తూ చెప్పాడతను.

• "పర్వాలేదే ఏమో అనుకున్నాను. నేను మర్చిపోయినా పెళ్లినాడు సంహిత గురించి చెప్పిన విషయం బాగా గుర్తుపెట్టుకున్నారే" నవ్వుకుంటూ లోపలికెళ్లింది ప్రజ్వ. ఆమెనే అనుసరించిన శ్రీరామ్, నేరుగా పెరట్లో కెళ్లి చెట్టునుంచి మునక్కాయలు దులుపుతూ వంటి ్లో వున్న భార్యనుద్దేశించి గట్టిగా చెప్పాడు.

"ఏమోయ్, ఆ రెండో ప్యాకెట్లో సంహిత కోసమని శారీ కొన్నా . ఆవిడ వెళ్లేటప్పుడు, పచ్చడి సీసాతోపాటు ఆ చీర పెట్టడం గుర్తుంచుకో!"

శ్రీరామ్ మాటలు సంహిత చెవిన కూడా పడడంతో అతని ద్వంద్వ ప్రవర్తనకు ముందు ఆశ్చర్యపోయినా, ఆలస్యంగా అర్థం చేసుకుని, ఆనందించి ప్రజ్వల బలవంతంపై మరో నాలుగు రోజులు అక్కడే ఆగి పిన సంహిత ప్రయాణానికి సిద్ధపడుతుండగా, ఆ గదిలో అడుగుపెట్టింది ప్రజ్వల.

చేతిలో చీర స్నేహితురాలి చేతిలో వుంచి, మంచంపై కూర్చుంది ప్రజ్వల. "మళ్లీ చెప్తున్నానని అనుకోకు. ఆయన బిహేవియర్ నిన్ను ఇబ్బంది పెట్టివుంటే ప్లీజ్ ఫర్ గివ్ హిమ్"

"అయ్యో! అలాంటిదేం లేదే! నేను అర్థం చేసుకునే ప్రయత్నంలో మీవారి పొదుపరితనాన్ని, పీనాసితనంగా అపార్థం చేసుకున్నానే!" ప్రజ్వల పక్కనే కూర్చుని చెప్పింది సంహిత.

"మాది ఇంటర్‌కాస్ట్ మ్యారేజ్ అనే సంగతి నీకూ తెలును కదే! మా వివాహం అన్ని వైపుల్నుండి మార్గాల్ని మూసేస్తే, కట్టుబట్టలతో గడపదాటిన మేమిద్దరం మరొకరి ముందు చెయ్యి చాపకుండా మా కాళ్లమీద మేము



## ఇదేమిటబ్బా!

**నేను పెళ్లంటూ చేసుకుంటే అక్షయ్ ఖన్నాలాంటి కుర్రాడినే చేసుకుంటాను- అంటూ అమీషా పటేల్ ఈమధ్య సెలవిచ్చింది. అక్షయ్ అంటే అమీషాకి అంత 'ఇది' ఎందుకబ్బా అనే డౌటు అందరికీ రావడం సహజం. అక్షయ్ ముఖం ఎంతో కాంతివంతంగా చూడముచ్చటగా వుంటుందిట. మరి అతని 'లాంటి' వాడిని కాకుండా అతన్నే చేసుకోవచ్చుగా అంటే అలాంటి వుద్దేశాలేం లేవట. అమీషా మాటలకి అర్థం ఏంటో మరి!**

నిలబడాలని ఆ క్షణమే నిశ్చయించుకున్నాం. ఆయన కాంట్రాక్టర్‌గా కెరీర్ స్టార్ట్ చేశారు. ఆయన తెచ్చే కొద్ది సంపాదనతోనే ఇల్లు గడవాలి. అందుకే ఇద్దరం మాకిష్టమైన ఎన్నో సరదాలను చంపుకున్నాం. అనవసర ఖర్చుల్ని తగ్గించుకున్నాం. అలాగని డబ్బుకి కక్కుర్తిపడి అసంతృప్తితో రోజుల్ని నెట్టుకొచ్చేంతగా అప్పుల్ని కూడా ఆదరించలేనంతగా హీనస్థితికి మేమింకా దిగజారలేదే" తలవంచుకుని చెప్పుకుపోతున్న స్నేహితురాలి భుజంపై చెయ్యి వేసింది సంహిత.

"మనసులో అనవసరమైన అనుమానాలు పెట్టుకుని, నిండైన మీ సంసారంలో లేని లోటును వెదికే ప్రయత్నంలో మీవారిని పీనాసి అని అపార్థం చేసుకున్న నన్ను... నన్ను క్షమించవే" సంహిత కంఠం జీరబోయింది.

అపార్థం వీడి తేలికైన మనసుతో, తన మూడవ స్నేహితురాలు మేఘనను కలవడానికి ప్రయాణమైంది సంహిత.

★ ★ ★

మేఘన భర్త పేరు పొందిన కార్డియాలజిస్టు. 'నవ్వు... నవ్వించు' అనే సూత్రాన్ని సర్వదా అనుసరించే

నరదా వ్యక్తికి భార్య అయిన వే ున అదృష్టవంతురాలని అనుకోకుండా వుండలేకపో ంది సంహిత. ఇంట్లో వున్నంతసేపు కామెంట్లతో. జ లతో, నరదాగా గడిపేసే మోహన్ పట్ల ఆమె మనను అభిమానం ఏర్పడింది. అయితే ఏలున్నప్పుడల్లా ఆ స్నేహితురాళ్లతో చెట్టాపట్టా లేసుకుని షికార్లకెళ్లిపోవటం, ంతకుమించి, తను అక్క డికొచ్చింది మొదలు పొగొట్ట న్న విలువైన వస్తువేదో దొరికినట్టు తన వంక అదోలా గాడడం ఏమాత్రం సంహి తకు నచ్చలేదు.

అలాంటి భర్తతో ఎలా ్యన్యంగా మనలగలుగు తోందో అర్థంకాని సంహిత ఓర ఏకంగా మేఘననే అడి గేసింది.

"అంత ఇంటిమేట్‌గా... అ నువ్వు పక్కన లేకుండా, ఆడస్నేహితురాళ్లతో ఎక్కడిక ే అక్కడికి మీ ఆయన చెక్కేయడం, నువ్వెలా సహిన స్తావోగానీ, నాకు మాత్రం ఏమాత్రం నచ్చలేదే!"

సంహిత అనుమానాన్ని ఊహించిన మేఘన- "సంసారం అనేది నమ్మకం నే పునాది మీద కట్టిన భవంతి లాంటిది. ఆ పునాది లంగా వున్నంతకాలం ఆ సంసారానికెప్పుడూ ప్రమాదం రాదు. మా ఇద్దరి మధ్య వున్నవి అంతులేని ప్రేమ, అం కుమించిన నమ్మకంగానీ అర్థంలేని అనుమానాలు కావే మరో మాటకు అవకాశం లేకుండా చెప్పింది.

ఆ సమాధానంతో మ సును మెలిపెడుతున్న మోహన్ ప్రవర్తన గురించి వె డి చేయదలచుకున్న కోరి కను మనసులోనే అణిచేస కుని మౌనం దాల్చింది సంహిత.

"బయటకలా కనిపిం ా ఆయన మనసులో స్థానం నా ఒక్కదానికేనే! ఈ షయం ఇంత కొద్ది సమ యంలో నీకు అవగతమ లా మాటల్లో చెప్పడం కష్టం. అన్నట్టు... ఈరోజు వ్వు ఊరెళ్లిపోతున్నావని తెలిసి, హాస్పిటల్‌కి వెళ్లబోతూ ఈ గిఫ్ట్ నీకివ్వమని ఇచ్చి వెళ్లారు. తీసుకో" అంటూ బ గారు పట్టీలున్న గిఫ్ట్‌బాక్స్ ఫ్రెండ్ చేతిలో పెట్టింది మేఘ

మనసులో ఆలోచనలు రుగులు తీస్తుండగా, ఆ గిఫ్ట్ ఇవ్వడం వెనుక మోహ అంతరార్థాన్ని మేఘనతో చెప్పేయాలనుకుని సంహి నోరు తెరవబోయింది. అంతలో... "ఇవి ఆయనెంతో ఇష్టపడి తన చెల్లెలి పెళ్లి కోసం తయారుచేయించిన ప లే! ఆ అమ్మాయి యాక్సి డెంట్‌లో చనిపోవడంతో జ్ఞాప ంగా వీటిని ఆయన బీరు వాలోనే దాచారు. నువ్వు ఆ న చెల్లెలిలా వున్నావట. నువ్విక్కడికొచ్చిన క్షణం నుం నాతో ఎన్నిసార్లు అన్నారో ఆ మాట. తోబుట్టువుగా భా ంచి ఇస్తున్న బహుమతిని స్వీకరించమని నీతో చెప్పమ న్నారే!" మేఘన చెప్పటం ముగించింది.

మేఘన మాటలు విన్న ంహితకు తన మీద తనకే అసహ్యమేసింది. మనసులో అనుమానమంతా కన్నీ రుగా ప్రవహించింది. అప్పట రకూ గుండెల్లో బిగించిప ట్టిన బాధంతా మాటల వెల్ల ై ప్రవహించడం మొదలె ట్టింది.

"ఎదుటి వ్యక్తి ఇష్టాఇష్టాలను, అభిప్రాయాలను గౌర ించి మసలుకునే మీ నిండు మనస్తత్వాలలో కాంప్రమైజే న్ లోపం చూపించి, అర్థంలేని, ఎందుకూ పనికిరాని భిప్రాయాలతో ఇప్పుడు మీరంతా అనుభవిస్తున్న ంతటి ఆనందాన్ని దూరం చేసుకున్నాను. స్నేహితులైన ీరు ముగ్గురూ పెళ్లిళ్లు చేసుకుంటుంటే మీ భవిష్య త్తుల గురించి అర్థరహితంగా వాదించాను. కానీ ఇప్పుడు ీ కాపురాలు చూశాక, లోపం ఎదుటివ్యక్తిలో కాదు, ాలోనే వుందని నాకర్థమైంది" ఒక్కసారిగా బరస్ట్ అయిన ంహితను ఆపదల్చుకోలేదు మేఘన.

"అనుమానాలతో అపోహలతో ప్రతి మనిషిలో ప్పుల్ని ఎంచి, నాకు దగ్గర కాబోయిన వ్యక్తుల్ని దూరం సుకున్నాను. నా జీవితాన్ని చేజేతులా నేనే నాశనం చేసు కున్నాను"

"ప్రతి వ్యక్తికీ కొన్ని ఇష్టాఇష్టాలు వున్నట్టే, ఆ వ్యక్తి మన త్వంలో భాగంగా కొన్ని బలహీనతలు కూడా వుంటాయి. ఆ బలహీనతల్ని అవలక్షణాలుగా అపార్థం చేసుకునేటట్ట ుతే ఈ భూప్రపంచంలో అవి లేని ఏ ఒక్క వ్యక్తీ నీకు నిపించడు. ఇప్పటికీ మించిపోయిందేమీ లేదు. నిన్ను ప్రాణాధికంగా ఇంకా ప్రేమిస్తూనే వుండిపోయిన సాత్వి క్‌తో పెళ్లికి అంగీకరించి, జీవితాన్ని పండించుకో!" స్నేహి తురాలిని అనునయిస్తూ, చెప్పింది మేఘన.

మేఘన మాటలతో చివ్వున తలెత్తిన సంహిత ఆశ్చర్యంగా అడిగింది- "సాత్విక్ ఇంకా నన్ను ప్రేమి స్తూనే వున్నాడా?"

## ఎక్స్‌పోజింగ్ రోల్!

**ఆచి తూచి పాత్రల్ని సెలెక్ట్ చేసుకుంటున్న బిపాసాబసు, పూజాభట్ నిర్మిస్తున్న 'జిస్మ్' చిత్రం నుంచి పక్కకి తప్పుకుంది. ఈ చిత్రంలో తనను కేవలం ఎక్స్‌పోజింగ్ చేయడానికి మాత్రమే ఉద్దేశించి, ఓ పాత్ర క్రియేట్ చేశారని, ఇలాంటి కారెక్టర్స్ చేయడం తనకు నచ్చక పోవడం వల్లనే ఈ సినిమా తను చేయబో వడం లేదని తేల్చిచెప్పేసింది బిపాసా.**

"అవును. నిన్ను తప్ప... నన్ను రుధిరను, జ్జలను ఇప్పటికీ కలుస్తూనే వున్నాడు కలిసి ప్పుడల్లా... నిన్ను తనతో పెళ్లికి ఒప్పించమని అడుగుతూనే వున్నాడు" నవ్వుతూ చెప్పింది మేఘన.

"అతని ప్రేమను తూలనాడి, ఛుల న చేసి నేను పెద్ద తప్పే చేశాను. అయినా అతనింకా నన్నే కోరుకుంటున్న ప్పుడు అతనితో పెళ్లికి అంగీకరించి నా తప్పు దిద్దుకోవాలని వుంది" చెప్పింది సంహిత. మబ్బులు వీడిన జాబిల్లిలా వెలిగిపో తున్న ఆమె ముఖంలో ఆనందం ప్రతిఫలించడం మొద లెట్టింది.

"అయితే ఈ శుభవార్త నేరుగా సాత్విక్‌తోనే చెప్పే యవే" అంటూ హుషారుగా సంహితకు కార్డ్‌లెస్ ఫోన్ అందించింది మేఘన.

"ఉహూ... ముందీ విషయం డాడీతో చెప్పాలి" అంటూ ఫోన్ డయల్ చేసి, తండ్రితో మాట్లాడింది సంహిత.కూతురు చెబుతున్న శుభవార్త విన్న రామకృష్ణ, తన ప్లాన్ గ్రాండ్ సక్సెస్ అయినందుకు, చిన్నపిల్లాడిలా గంతులేశాడు.

*

